PRGI No : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

చీఫ్ ఎడిటర్ : పస్తం సైదులు, సంపుటి : 03 సంచిక - 318 పేజీలు - 08 సోమవారం 12 అక్టోబర్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించిన ప్రధాని మోదీ



**రూ.13 వేల కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శ్రీకారం**

**తొలి అక్షరం/చెన్నై,అక్టోబర్ 11:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం తమిళనాడులో పర్యటించారు. చెన్నై మెట్రో రైలు రెండో దశలో భాగంగా రూ.4,900 కోట్ల వ్యయంతో నిర్మించిన పూందమల్లివడపళని మార్గాన్ని ప్రారంభించారు. అనంతరం తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌తో కలిసి పోరూరు బైపాస్ స్టేషన్ నుంచి మిగతా2లో...

## సుప్రీంకోర్టుకు మార్చ్‌గా తరలిరండి!




**యువతకు రాహుల్‌గాంధీ పిలుపు**

**ఓట్ల చోరీని అడ్డుకోవాలి.. సీఈసీ రాజీనామా చేయాలి**

**సోమవారం ప్రజాస్వామ్య పరిరక్షణకు నిరసన ప్రదర్శన**

## ఢిల్లీలో యువతపై పోలీసుల లాఠీచార్జి!

**సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ ఆందోళనలు**

**సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్‌పై దాడి.. ఆస్పత్రికి తరలింపు**

**విద్యార్థులు, యువజన సంఘాల కార్యకర్తల అరెస్టులు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 11:** దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువజన సంఘాల ఆందోళనలపై పోలీసులు, కేంద్ర భద్రతా బలగాలు కఠినంగా వ్యవహరించాయని నవతెలంగాణ కథనం పేర్కొంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి, యువజన మిగతా2లో...

## సర్‌తో గట్టెక్కేందుకు

# కమలం కుట్ర!

**● గోవాలో ఓట్ల తొలగింపుతో మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ యత్నం ● భూములు అన్యాక్రాంతం.. అభివృద్ధిని గాలికొదిలేశారు ● బీజేపీ పాలనతో విసిగిపోయిన ప్రజలు: సీఎం రేవంత్‌రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** గోవాలో రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చిన బీజేపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్న నేపథ్యంలో ఓట్ల తొలగింపుతో మూడోసారి అధికారంలోకి రావాలని కమలం పార్టీ ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ముఖ్యంగా పేదలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీల ఓట్లను తొలగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గోవా కాంగ్రెస్ మిగతా2లో...



## స్థానిక ఎన్నికల్లో కూటమి

# విజయమే లక్ష్యం

**నేతలంతా సమన్వయంతో పనిచేయాలి: చంద్రబాబు**

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 11:** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ సన్నాహాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముమ్మరం చేశారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ నేతలకు సూచించారు. మంత్రులు, జిల్లా మిగతా2లో...

## గిరిజన గ్రామాలకు

# అభివృద్ధి బాట!

**రహదారుల నిర్మాణానికి ప్రత్యేక ప్రాధాన్యం: పవన్ కల్యాణ్**

**రూ.2,052 కోట్లతో 'అడవితల్లి బాట 2.0' పనులు**




## బారికేడ్లు తొలగించండి..

# మెట్రోను నడపండి!

**● కేంద్రానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు ● ప్రజా రవాణాను నిలిపివేయడం సరికాదు**

**● శాంతియుత నిరసనలకు అవకాశం కల్పించాలి.. అక్రమ నిర్బంధాలు వద్దు**



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** దేశ రాజధాని ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో విధించిన ఆంక్షలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రహదారులపై ఏర్పాటు చేసిన బారికేడ్లను వెంటనే సమీక్షించి, శాంతిభద్రతలు లేదా ట్రాఫిక్ అవసరాలకు తప్పనిసరి కానివాటిని తొలగించాలని అధికారులను ఆదేశించింది. మెట్రో రైళ్లు, రైల్వే సేవలను సాధారణంగా కొనసాగించాలని, ప్రజల రాకపోకలకు అనవసరమైన ఆటంకాలు కల్పించవద్దని స్పష్టం చేసింది.ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగిన నిరసనల నేపథ్యంలో పోలీసులు విధించిన మిగతా2లో...

## భారత్ - జపాన్ స్నేహబంధం

# చిరకాలం!

**● సాంకేతికత, పరిశ్రమలు, పెట్టుబడుల రంగాల్లో మరింత సహకారం**

**● హైదరాబాద్‌లో ఘనంగా జపాన్ ఫెస్టివల్2026 ● పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలే రెండు దేశాల బంధానికి పునాది: స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** భారత్, జపాన్ దేశాల మధ్య ఎన్నో ఏళ్లుగా స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతున్నాయని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య విలువలు, ఆర్థిక సహకారం రెండు దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ హైటెక్ సిటీలోని సైబర్ గార్డెన్స్‌లో నిర్వహించిన జపాన్ ఫెస్టివల్2026లో రాష్ట్ర విద్యుత్, గనుల శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామితో కలిసి ఆయన మిగతా2లో...




## నాలుగైదు రోజుల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన!

**- ఆశావహుల జాబితా అధిష్ఠానానికి పంపించాం: రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు**

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం..

# యాసంగి సాగు వద్దు!




## సిరిసిల్లలో శాశ్వత క్యాంపస్

# నిర్మాణం చేపట్టండి!

- సీఎం రేవంత్‌రెడ్డికి కేటీఆర్ విజ్ఞప్తి
- రూ.402 కోట్లతో మంజూరైన పనుల్లో జాప్యం ఎందుకు?
- కొత్త భవనం పూర్తయ్యే వరకు ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగించాలి



# ఢిల్లీలో యువతపై పోలీసుల లాఠీచార్జి!

(మొదటి పేజీ తరువాయి)

సంఘాలు ఆదివారం కన్నాట్ ప్లేస్ పరిసరాల్లో నిరసనలు నిర్వహించాయి. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయగా, లాఠీచార్జిలో కొందరు గాయపడినట్లు కథనం తెలిపింది. రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్ సమీపం నుంచి జంతర్ మంతర్ వైపు ర్యాలీగా బయలుదేరిన కార్యకర్తలను పాలికా బజార్ ప్రాంతంలో పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆందోళనకారులను చుట్టుముట్టి పోలీసు వాహనాల్లోకి ఎక్కించారని, వాహనాల్లోనూ దాడులు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని కథనం పేర్కొంది. ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ తదితర సంఘాల నాయకులు, కార్యకర్తలు నిరసనల్లో పాల్గొన్నారు. సీపీఐ(ఎం) రాజ్యసభ సభ్యుడు జాన్ బ్రిట్టాస్ నిరసన ప్రాంతంలో మీడియాతో మాట్లాడుతుండగా పోలీసులు ఆయనపై దాడి చేశారని కథనం ఆరోపించింది. ఆయన స్పృహ కోల్పోయిన అనంతరం రోడ్డుపక్కన వదిలివేయగా, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు ఆటోలో రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రికి తరలించినట్లు తెలిపింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బ్రిట్టాస్‌ను సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఏ. బేబీ, ఇతర నాయకులు పరామర్శించారు. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో భారీగా పోలీసు, కేంద్ర భద్రతా బలగాలను మోహరించినప్పటికీ ఆందోళనలు కొనసాగాయని కథనం వివరించింది. సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల్లో నిరసనలు, అరెస్టులు కొనసాగినట్లు పేర్కొంది. ఎన్నికల కమిషన్ వ్యవహారాలు, ఓటర్ల జాబితాపై నిరసనకారులు ప్రశ్నలు లేవనెత్తుతూ సీఈసీ రాజీనామాను డిమాండ్ చేశారు.

# సర్‌తో గట్టెక్కేందుకు కమలం కుట్ర!

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో ఆదివారం చీఫ్టెన్స్ స్మారకం నుంచి కున్కోలిమ్ బస్టాండ్ వరకు నిర్వహించిన పాదయాత్రలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ.. గోవాలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే స్థానిక ప్రజలు తమ సొంత రాష్ట్రంలోనే పరాయివారిగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల భూములు, ఆస్తులు, హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీ ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గోవా పర్యటనకు రావాల్సి ఉన్నప్పటికీ, ఢిల్లీలో నిరసన కార్యక్రమాల కారణంగా రాలేకపోయారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయన ప్రతినిధిగా తాను గోవాకు వచ్చానని చెప్పారు. బీజేపీ పాలనలో రాష్ట్రంలోని భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, అభివృద్ధిని పక్కనపెట్టి స్థానిక ఆస్తులను ఇతరులకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గోవా యువత మాదకద్రవ్యాల బారిన పడుతోందని, రాష్ట్రం మాదకద్రవ్యాల సరఫరాకు కేంద్రంగా మారుతోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. 'నషా ముక్త్ భారత్' గురించి మాట్లాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి గోవాలో ఈ సమస్యను ఎందుకు అరికట్టడం లేదని ప్రశ్నించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ముఠాలు, భూకబ్జాదారుల ప్రభావం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని సూచించారు. గోవా ప్రజలు గతంలో రెండుసార్లు బీజేపీని నమ్మి మోసపోయారని, మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని రేవంత్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్‌కు కాకుండా ఇతర పార్టీలకు వేసే ఓట్లు బీజేపీకి లాభం చేకూర్చవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. గోవా ప్రజల హక్కులు, భూములు, సంస్కృతి, పర్యావరణ పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోరును రాముడు, రావణుడి మధ్య పోరుతో పోల్చిన రేవంత్‌రెడ్డి.. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీ దేశాన్ని ఏకం చేసేందుకు భారత్ జోడో యాత్ర చేపట్టారని, ప్రధాని మోదీ దేశంలో విభజన రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గోవా ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. 2026లో కేరళలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్న రేవంత్‌రెడ్డి, 2027లో గోవాలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గోవా నుంచి ఢిల్లీ ఎర్రకోట వరకు త్రివర్ణ పతాకం ఎగరడం ఖాయమని వ్యాఖ్యానించారు. **స్థానిక గుర్తింపును కాపాడేందుకు యాత్ర** గోవా భూములు, పర్యావరణం, సంస్కృతి, వారసత్వం, స్థానిక గుర్తింపును కాపాడాలనే లక్ష్యంతో కాంగ్రెస్ 'గోయ్ రాఖోన్స్' యాత్రను చేపట్టింది. గత నెల 22న పనాజీలో ప్రారంభమైన ఈ యాత్ర 27 రోజులపాటు రాష్ట్రంలోని 40 నియోజకవర్గాలను కవర్ చేయనుంది. 18న యాత్ర ముగియనుంది. బీజేపీ ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం తోపాటు స్థానిక హక్కుల పరిరక్షణకు మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

# గిరిజన గ్రామాలకు అభివృద్ధి బాట!

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించడంతోపాటు విద్య, వైద్యం, రవాణా, ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. ఆదివారం పోలవరం జిల్లా కాకవాడలో పర్యటించిన ఆయన 'అడవితల్లి బాట' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రహదారులు లేక గిరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బం దులను ప్రస్తావిస్తూ, వైద్య సేవల కోసం రోగులను డోలీలపై మోసుకెళ్లాల్సిన పరిస్థితులు మారాలని పవన్ కల్యాణ్ అన్నారు. గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి అధిక వ్యయం అవుతున్నప్పటికీ వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. రోడ్డు లేని గిరిజన గ్రామం ఉండకూడదనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 'అడవితల్లి బాట 2.0'లో భాగంగా రూ.2,052 కోట్లతో 1,341 గిరిజన ఆవాసాలకు 1,976 కిలోమీటర్ల మేర రహదారులు, 45 వంతెనల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రహదారి సౌకర్యం కల్పిస్తే గిరిజన విద్యార్థులకు పాఠశాలలకు వెళ్లడం, ప్రజలకు వైద్య సేవలు పొందడం, రైతులు తమ ఉత్పత్తులను మార్కెట్లకు తీసుకెళ్లడం సులభమవుతుందని వివరించారు. అల్లూరి సీతారామరాజు తనకు స్ఫూర్తి అని, గిరిజనుల సంక్షేమం కోసం పనిచేయడం బాధ్యతగా భావిస్తున్నానని పవన్ కల్యాణ్ అన్నారు. రాకోట ప్రాంతంలో వెదురుతో వస్తువులు తయారు చేసే గిరిజనులకు మార్కెట్ సదుపాయం కల్పించే దుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలని, ప్రస్తుతం అభివృద్ధిపైనే దృష్టి పెట్టామని పేర్కొన్న పవన్ కల్యాణ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

## సిరిసిల్లలో శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టండి!

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలకు శాశ్వత క్యాంపస్ నిర్మాణం చేపట్టి, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. క్యాంపస్ నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి, విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2021లో రూ.402 కోట్ల పరిపాలనా అనుమతులతో మంజూరైన జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాల శాశ్వత క్యాంపస్ నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాలేదని కేటీఆర్ పేర్కొన్నారు. మండేపల్లి గ్రామంలో కళాశాల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించినప్పటికీ, నిర్మాణ పనులు మొదలుకాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం అగ్రహారంలోని డిగ్రీ కళాశాల ప్రాంగణంలో తాత్కాలికంగా తరగతులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత ప్రాంగణం నుంచి కళాశాలను మరో ప్రైవేటు భవనానికి తరలించాలనే ప్రతిపాదనలు విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే అవకాశం ఉందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తరగతులు, విద్యా కార్యకలాపాలకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండేపల్లిలో కేటాయించిన స్థలంలో శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేసి, పనులను వేగవంతం చేయాలని కేటీఆర్ కోరారు. కొత్త క్యాంపస్ నిర్మాణం పూర్తయ్యే వరకు కళాశాలను ప్రస్తుత ప్రాంగణంలోనే కొనసాగిం చేందుకు అనుమతించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించాలని కోరారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం..

# యాసంగి సాగు వద్దు!

- రైతులకు మంత్రి పొంగులేటి సూచన
- సాగునీటితోపాటు తాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం
- నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలి

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు తగ్గే అవకాశం ఉందని, దీంతో సాగునీటితోపాటు తాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారవచ్చని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఈ యాసంగిలో పంటల సాగుకు దూరంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే పంటలు సాగు చేసిన రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ నిర్ణయాలు తీసుకోవాలని, నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని కోరారు. వ్యవసాయ అవసరాలతోపాటు ప్రజల తాగునీటి అవసరాలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగంలోనూ ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అవసరమైన మేరకే విద్యుత్‌ను ఉపయోగించాలని పొంగులేటి సూచించారు. భవిష్యత్తులో నీటి కొరతతో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం సూచించే మార్గదర్శకాలను రైతులు, ప్రజలు పాటించాలని కోరారు.

## జిబూటీలో ఘోర

# పడవ ప్రమాదం..139 మంది మృతి

**- మరో 116 మంది గల్లంతు.. మృతుల్లో 15 మంది చిన్నారులు**

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** తూర్పు ఆఫ్రికా దేశమైన జిబూటీ తీరంలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. వలసదారులతో యెమెన్‌కు వెళ్తున్న పడవ బోల్తాపడటంతో 139 మంది మరణించగా, మరో 116 మంది గల్లంతయ్యారు. ఈ విషయాన్ని అంతర్జాతీయ వలసల సంస్థ (ఐఓఎం) వెల్లడించింది. ఈ నెల 8న సుమారు 350 మందితో బయలుదేరిన పడవ, ఒబాక్ పట్టణానికి ఉత్తరాన గుహెరా సమీపంలో ప్రమాదానికి గురైంది. మృతుల్లో 15 మంది చిన్నారులు ఉన్నారు. 80 మందికి పైగా ప్రాణాలతో బయటపడినట్లు సమాచారం. గల్లంతైన వారి కోసం జిబూటీ అధికారులు, ఐఓఎం సిబ్బంది గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. బాధితులకు వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం కల్పిస్తున్నారు. ఆఫ్రికా దేశాల నుంచి గల్ఫ్ ప్రాంతాలకు వెళ్లే వలసదారులు ఈ ప్రమాదకర సముద్ర మార్గాన్ని వినియోగిస్తుంటారు. ఉపాధి, మెరుగైన జీవితం కోసం చేపడుతున్న ప్రయాణాలు ప్రాణాంతకంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. వలసదారుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేస్తోంది.

## సీఎం విజయ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించిన ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

పూందమల్లి బైపాస్ స్టేషన్ వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో రూ.13 వేల కోట్లకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు మోదీ శంకుస్థాపనలు చేశారు. పూర్తయిన ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. చెన్నై మెట్రో రెండో దశలోని కొత్త మార్గం నగరంలోని పలు ప్రాంతాల మధ్య రవాణా సౌకర్యాలను మెరుగుపరచనుంది. ఈ మార్గంలో ప్రత్యేకంగా 3.7 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ నిర్మాణం ఉంది. రోడ్డు రవాణా, రైల్వేలు సహా వివిధ రంగాలకు చెందిన ప్రాజెక్టులు తమిళనాడు మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడతాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. మెట్రో ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి విజయ్ కలిసి రైలులో ప్రయాణించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# సుప్రీంకోర్టుకు మార్చ్‌గా తరలిరండి!

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** యువతపై పోలీసులు, బీజేపీకి చెందిన వ్యక్తులు దాడులు చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు సోమవారం సుప్రీంకోర్టు వైపు మార్చ్ నిర్వహిస్తామని ప్రకటించారు. యువత, ప్రతిపక్ష పార్టీలు, పౌర సంఘాలు, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉన్నవారంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో శనివారం శాంతియుతంగా నిరసన తెలిపిన యువతపై దాడులు జరిగాయని రాహుల్‌గాంధీ విమర్శించారు. ఓట్ల చోరీ ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిలిపివేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి వినతిపత్రం అందజేస్తామని వెల్లడించారు. పార్టీలు, కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా నిలవాలని రాహుల్‌గాంధీ కోరారు. ప్రేమ, సోదరభావం, దేశభక్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, పరిశీలకులు, ముఖ్య నేతలతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఎన్నికల వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. 2024 ఎన్నికల కంటే ఎక్కువ ఓట్ల శాతం సాధించేలా కృషి చేయాలని, నేతల పనితీరును సమీక్షించి రేటింగ్‌లు ఇస్తామని చంద్రబాబు తెలిపారు. కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం క్షేత్రస్థాయి వరకు ఉండాలని, ఉమ్మడిగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. రాబోయే 50 రోజులు ఎన్నికలపై ప్రత్యేక దృష్టి సారించి పనిచేయాలని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 40 శాతం మేర పార్టీ టికెట్లు కేటాయించే దిశగా కృషి చేస్తామని వెల్లడించారు. 'జయహో బీసీ! జనాభాలో సగంకూటమి ఇచ్చింది బలం' అనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేపట్టాలని సూచించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నేతలకు చెప్పారు. స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిస్తే రాష్ట్రంలో 'ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పడుతుందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కూటమి సమన్వయ కమిటీలను క్రియాశీలం చేయాలని, ప్రత్యర్థి పార్టీల విమర్శలకు వాస్తవాలతో సమాధానం ఇవ్వాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో గత వైసీపీ ప్రభుత్వంపై ఆయన విమర్శలు చేశారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

## బారికేడ్లు తొలగించండి.. మెట్రోను నడపండి!

(మొదటి పేజీ తరువాయి)

ఆంక్షలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. శాంతియుతంగా నిరసన తెలిపే వారిని అక్రమంగా నిర్బంధించరాదని, చట్టప్రకారం మాత్రమే చర్యలు తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజల స్వేచ్ఛాయుత రాకపోకలకు, ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనలకు అవకాశం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొంది. శాంతిభద్రతలను కాపాడే పేరుతో సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని సూచించింది. ఇంటర్నెట్ సేవలకు అనవసరంగా అంతరాయం కలగకుండా చూడాలని కూడా ఆదేశించింది. మెట్రో, రైల్వే స్టేషన్ల మూసివేతతో ఉద్యోగులు, విద్యార్థులు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. భద్రతా కారణాలతో అవసరమైన పరిమితులు విధించవచ్చని, అయితే ప్రజా రవాణా పూర్తిగా నిలిచిపోయేలా చర్యలు ఉండకూడదని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రజల ప్రయాణ స్వేచ్ఛను కాపాడుతూ, చట్టబద్ధమైన పరిమితుల పరిధిలో శాంతిభద్రతలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు సూచించింది.

## భారత్ - జపాన్ స్నేహబంధం చిరకాలం!

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. సాంకేతికత, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, విద్య, సాంస్కృతిక మార్పిడి వంటి రంగాల్లో భారత్, జపాన్ సంబంధాలు గణనీయంగా అభివృద్ధి చెందాయని చెప్పారు. హైదరాబాద్ సమాచార సాంకేతికత, ఔషధాలు, జీవసాంకేతికత, పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జపాన్‌లోని హిరోషిమా ప్రాంతంతో పెట్టుబడులు, ఆధునిక తయారీ, సాంకేతికత, నూతన ఆవిష్కరణల రంగాల్లో సహకారాన్ని మరింత పెంచుకునేందుకు అవకాశాలు ఉన్నాయని స్పీకర్ పేర్కొన్నారు. హిరోషిమా శాంతి, స్థిరత్వం, మానవ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. భారత్, జపాన్ మధ్య ఇప్పటికే ఉన్న స్నేహ సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని, ప్రజల మధ్య పరస్పర సంబంధాలు పెంపొందించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇరు దేశాల సహకారం ద్వారా పారిశ్రామిక, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని పేర్కొన్నారు.

# నాలుగైదు రోజుల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన!

- ఆశావహుల జాబితా అధిష్ఠానానికి పంపించాం: రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 11:** తెలంగాణలో జరగనున్న రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి నాలుగైదు రోజుల్లో బీజేపీ అభ్యర్థులను ప్రకటిస్తామని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థులుగా పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల పేర్లను ఇప్పటికే పార్టీ అధిష్ఠానానికి పంపించామని వెల్లడించారు. తుది నిర్ణయం అధిష్ఠానమే తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో తాను పోటీ చేయాలా? వద్దా? అనే అంశంపై కూడా పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని రాంచందర్‌రావు పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియపై పార్టీ నాయకులు ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. అంతకుముందు రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీకి అభినందనలు తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్‌తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఇప్పటికే కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించగా, బీఆర్ఎస్ కూడా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది.

# ప్రాణాలతో చెలగాటమాడవద్దు

**- సామాజిక చైతన్యం దిశగా**

**మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసుల పిలుపు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్11:** మద్యం సేవించి వాహనం నడపడం అంటే కేవలం చట్టాన్ని ఉల్లంఘించడం మాత్రమే కాదు మీ ప్రాణంతో పాటు ఎదుటివారి కుటుంబాల ఆశలను రోడ్డుపై తుడిచిపెట్టడమే. ఇటీవల మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో కేవలం ఒక్క వారంలోనే (అక్టోబర్ 4 – 10) ఏకంగా 284 మంది మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు.ఇందులో 257 మంది టూ వీలర్స్, 20 మంది కార్లు, 6 ఆటోలు, ఒక భారీ వాహన చోధకుడు ఉన్నారు. సమాజంలో ఈ స్థాయి నిర్లక్ష్యం ఎంత ప్రమాదకరమో ఈ గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. **ఒక్క క్షణం ఆలోచించండి:** మీ కోసం ఇంట్లో ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు, భార్యాపిల్లల భవిష్యత్తు ఏమవ్వాలి? మద్యం మత్తులో చేసే చిన్న తప్పిదం వల్ల ఎదుటి కుటుంబం రోడ్డున పడితే ఆ పాపం ఎవరిది? జైలు శిక్ష పడితే మీ




ఉద్యోగం, భవిష్యత్తు, సమాజంలో గౌరవం అన్నీ బూడిదలో పోసిన పన్నీరే అవుతాయి. **చట్టం ఇప్పుడు చాలా కఠినం – 10 ఏళ్ల జైలు శిక్ష:** మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమై ఎవరైనా ప్రాణాలు కోల్పోతే, ఇకపై సాధారణ యాక్సిడెంట్ కేసుగా పరిగణించరు. భారతీయ న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ 105 ప్రకారం "హత్యతో సమానమైన తీవ్ర నేరంగా భావించి కేసు నమోదు చేస్తారు. దీనికి గరిష్టంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుంది. ఇప్పటికే గత వారంలో కోర్టుకు హాజరుపరిచిన కేసుల్లో 3 మందికి జైలు శిక్ష పడగా, 26 మందికి జరిమానాతో పాటు రోడ్లపై 'సామాజిక సేవ శిక్ష విధించారు. **మన బాధ్యత – సురక్షిత ప్రయాణం:** తాగి ఉంటే స్టీరింగ్ ముట్టుకోవద్దు: ఆల్కహాల్ తీసుకున్నప్పుడు ప్రత్యామ్నాయంగా క్యాబ్, ఆటో లేదా మద్యం సేవించని స్నేహితుడి సహాయం తీసుకోండి. స్నేహితులను వారించండి: మీతో ఉన్నవారు మద్యం తాగి డ్రైవింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఖచ్చితంగా నివారించండి. ప్రాణం విలువ గ్రహించండి: రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీసులు పిలుపునిచ్చారు. సురక్షితంగా ఇంటికి చేరుకుందాం.. కుటుంబాల్లో వెలుగులు నింపుదాం.

# అజ్ఞానమే మోసగాళ్ల మూలధనం

- **జ్ఞానమే పౌరుల ఆయుధం**
- **సైబర్ ఉచ్చు...రూ.కోట్లకు బురిడీ**
- **డిజిటల్ వల...నిమిషాల్లో ఖాతా ఖాళీ**
- **అపరిచితుల కాల్స్,ఆన్‌లైన్ లింకులతో డేంజర్**
- **డిజిటల్ అరెస్ట్,పార్ట్ టైమ్ జాబ్స్ పేరిట పగటి దోపిడీ**
- **మోసపోతే గోల్డెన్ అవర్ లో 1930కి కాల్ చేయండి**
- **మేడిపల్లి ఎస్హెచ్ఓ,సీఐ డి.జలంధర్ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్11:** డిజిటల్ విప్లవంతో నిమిషాల్లో జరిగిపోతున్న ఆన్‌లైన్ లావాదేవీలు ఒకవైపు నగరవాసుల జీవితాలను సులభతరం చేస్తుంటే మరోవైపు అదే సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ కేటుగాళ్ళు పగటి దోపిడీకి తెగబడుతున్నారు.క్లిక్ చేస్తే చాలు... జీవితాంతం కష్టపడి కూడబెట్టిన సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది.గంటల వ్యవధిలోనే ఖాతాలను ఖాళీ చేస్తున్న ముఠాలు రోజుకో కొత్త మార్గంలో వల విసురుతున్నాయని,ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని మేడిపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్హెచ్ఓ), సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) డి.జలంధర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. **రోజుకో కొత్త ఎత్తుగడ...ప్రధాన మోసాలు ఇవే:** సైబర్ నేరగాళ్ళు ఏ విధంగా అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారో సీఐ జలంధర్ రెడ్డి వివరంగా వెల్లడించారు. **డిజిటల్ అరెస్ట్ భయం:** మీ పేరిట డ్రగ్స్ పార్శిల్ వచ్చింది, సీబీఐ/ఈడీ కేసులు నమోదు చేశాం అంటూ వీడియో కాల్స్ చేసి బెదిరించే డిజిటల్ అరెస్ట్ అతిపెద్ద మోసమని తేల్చిచెప్పారు.చట్టంలో అలాంటి విధానమే లేదని స్పష్టం చేశారు. **ఆన్‌లైన్ పెట్టుబడులు – నకిలీ ఉద్యోగాలు:** తక్కువ సమయంలోనే రెట్టింపు లాభాలు ఇస్తామనే యాప్‌లు, యూట్యూబ్ లైక్‌లు కొడితే


మేడిపల్లి ఎస్హెచ్ఓ,సీఐ డి.జలంధర్ రెడ్డి

డబ్బులొస్తాయనే పార్ట్ టైమ్ ఉద్యోగాల ఆశ చూపి లక్షల రూపాయలు గుంజుతున్నారని తెలిపారు. **యుపిఐ,ఓటీపీ మాయాజాలం:** బ్యాంక్ వివరాలు, ఓటిపి,పిన్,సివివి లను ఎవరికీ చెప్పవద్దు. గుర్తుంచుకోండి మీ ఖాతాలోకి డబ్బులు రావడానికి (రిసీవ్ చేసుకోవడానికి) ఎలాంటి పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేదు. **నకిలీ లింకులు,కస్టమర్ కేర్:** గూగుల్‌లో దొరికే కస్టమర్ కేర్ నంబర్లు చాలావరకు నకిలీవని,వాట్సాప్/ఎస్ఎమ్ఎస్‌లలో వచ్చే అపరిచిత ఫిషింగ్ లింకులను క్లిక్ చేస్తే ఫోన్ హ్యాక్ అయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. నకిలీ లోన్ యాప్‌లు,బంధువుల పేరిట డిమాండ్: ప్లేస్టోర్ బయట లభించే చట్టవిరుద్ధమైన లోన్ యాప్‌లు డౌన్‌లోడ్ చేస్తే వ్యక్తిగత సమాచారం చోరీకి గురవుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో స్నేహితులు, బంధువుల ప్రొఫైళ్లతో డబ్బులు అడిగితే నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని సూచించారు.సాంకేతికత ఎంత వేగంగా పెరుగుతుందో,మన జాగ్రత్త అంతకంటే ఎక్కువగా ఉండాలి.సైబర్ నేరగాళ్ల వద్దకు మన సమాచారం వెళ్లకుండా చూసుకోవడమే తొలి రక్షణ అనుమానించడం,సరిచూసుకోవడం, రక్షించుకోవడం ప్రతీ పౌరుడి సూత్రం కావాలి అని సి.ఐ. డి.జలంధర్ రెడ్డి సూచించారు. **గోల్డెన్ అవర్ దాటకముందే స్పందించండి:** మోసపోయినట్లు గ్రహించిన మరుక్షణమే గోల్డెన్ అవర్(మొదటి గంట) అత్యంత కీలకమని సీఐ తెలిపారు. **వెంటనే కాల్ చేయండి:** ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలి. **ఆన్‌లైన్ ఫిర్యాదు:** cybercrime.gov.in పోర్టల్‌లో వివరాలు నమోదు చేయవచ్చు. **ఖాతాల ఫ్రీజింగ్:** మొదటి గంటలోపు ఫిర్యాదు చేస్తే, నేరస్థుల బ్యాంక్ ఖాతాల్లోకి వెళ్లిన మీ సొమ్మును అధికారులు తక్షణమే నిలిపివేసి రికవరీ చేసే అవకాశం 90శాతం వరకు ఉంటుంది. సమాజంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు మేడిపల్లి పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటారని మేడిపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) జలంధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరికైనా ఎలాంటి అనుమానాస్పద కాల్స్ లేదా మోసపూరిత లింకులు వస్తే, ఎటువంటి ఆందోళనకు గురికాకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఆయన ప్రజలను కోరారు.బాధితులు ఎప్పుడైనా మేడిపల్లి పోలీసులను సంప్రదించవచ్చని, సైబర్ నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ పోలీసులతో సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# చౌటుప్పల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో శరన్నవరాత్రి శోభ



**- బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**



**తొలి అక్షరం/చౌటుప్పల్, అక్టోబర్ 11:**చౌటుప్పల్ పట్టణంలోని భవానీనగర్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ వరకు నిర్వహించనున్న ఉత్సవాల్లో తొలిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలిరోజు పూజా కార్యక్రమాల్లో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ రమేష్ గౌడ్ దంపతులు, 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్‌అనిత దంపతులు పాల్గొన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ ఈడుతుల మస్తాన్ బాబు, పలువురు కౌన్సిలర్లు, దేవాలయ ధర్మకర్తలు, ప్రముఖ పాత్రికేయులు, స్థానిక ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి మాట్లాడుతూ, శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ నెల 21వ తేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు.

# ఎన్ఐఎన్ కాలనీలో వైభవంగా దుర్గామాత ప్రతిష్ట





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్11:** దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మేడిపల్లి పరిధిలోని ఎన్ఐఎన్ కాలనీలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కాలనీలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మూడో సంవత్సరం అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదమంత్రాలు, పూజా కార్యక్రమాల నడుమ అమ్మవారిని ప్రతిష్టించడంతో కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారికి పూజలు, హారతులు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు భక్తులకు అమ్మవారి దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా హోమాలు, అన్నదాన కార్యక్రమాలతో పాటు పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గంగపుత్ర సంఘం ప్రతినిధులు వెల్లడించారు.అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# అథ్లెటిక్స్‌లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**• జిల్లా అథ్లెటిక్స్‌లో 9 పతకాలు కైవసం • 3 స్వర్ణాలు,3 రజతాలు,3 కాంస్యాలు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), అక్టోబర్11:** రంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపిఎస్)విద్యార్థులు సత్తా చాటారు.వివిధ పరుగు, క్షేత్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి మొత్తం 9పతకాలు సాధించారు.వీటిలో మూడు స్వర్ణాలు,మూడు రజతాలు,మూడు కాంస్య పతకాలు ఉన్నాయి. అండర్–10 బాలికల విభాగంలో సీహెచ్ లాస్యశ్రీ 60,200 మీటర్ల పరుగు పందాల్లో స్వర్ణ పతకాలు సాధించింది.లంక పార్వతి ఈ రెండు విభాగాల్లో రజత పతకాలు గెలుచుకుంది.అండర్–10 బాలికల లాంగ్‌జంప్‌లో సాన్విక గౌడ్ కాంస్యం, అండర్–12 బాలికల లాంగ్‌జంప్‌లో ఎం.అశ్విని రజత పతకం సాధించారు. అండర్–14 బాలికల 60 మీటర్ల పరుగులో సింధం వజ్ర వరుణవి కాంస్య పతకం గెలుచుకుంది.బాలుర విభాగంలో అండర్–12 300 మీటర్ల పరుగులో సీహెచ్ రితేష్ రజతం, సీహెచ్ జీవన్ కాంస్య పతకాలు సాధించారు.విద్యార్థుల విజయాలపై పాఠశాల సిబ్బంది,యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి,క్రమశిక్షణ,శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ప్రోత్సహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్,సిబ్బంది తెలిపారు.

# చిన్నకోండూరులో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు విశేష స్పందన!

**• బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు.. సుమారు 50 మంది పట్టభద్రుల నమోదు**



**తొలి అక్షరం/చిన్నకొండూరు:అక్టోబర్ 11:** ఉమ్మడి వరంగల్‌ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో చిన్నకొండూరులో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు నమోదు కోసం వివరాలు అందించారు.అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలి ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగస్వాములు కావడానికి ఓటరు నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దేవరకొండ కనకచారి, బాతరాజు సైదులు, కాయితీ ముత్యాలు, పూజారి నర్సింహా, వూర సందీప్, ప్రసాదం రవి, వూర సృజన్, డాక్టర్ కనుకుర్తి శివకుమార్, దేవరకొండ భరత్, చింతపల్లి వినయ్, కొండూరు వికాస్, ఆమనగంటి మహేష్, చింతపల్లి శివకేశవ్, ఏళ్ళ వరుణ్‌రెడ్డి, బాలాచారి, సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న చిన్ననాటి స్నేహితుడికి ఆపన్నహస్తం!

**• పక్షవాతంతో మంచానపడిన బ్రహ్మచారి కుటుంబానికి రూ.85 వేల ఆర్థిక సాయం**



**తొలి అక్షరం/చౌటుప్పల్, అక్టోబర్ 11:**చిన్ననాటి స్నేహానికి నిలువెత్తు నిదర్శనంగా చౌటుప్పల్ జెడ్పీహెచ్ఎస్‌లో 198485 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నిలిచారు. పక్షవాతంతో మంచానపడిన తమ సహ విద్యార్థి రాచకొండ బ్రహ్మచారి కుటుంబానికి రూ. 85 వేల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లింగోజరం గ్రామానికి చెందిన బ్రహ్మచారి కేబుల్ టీవీ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. రెండు నెలల క్రితం పక్షవాతానికి గురికావడంతో మంచానపడిన ఆయనకు వైద్య ఖర్చులు భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు స్పందించి ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. పూర్వ విద్యార్థులు గుజ్జుల సురేందర్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ చొరవ తీసుకోగా, ఇతర మిత్రులు, స్నేహితురాళ్లు తమ వంతు సహకారం అందించారు. గురువులు పులిపాటి గిరిధర్ రావు, మారుపాక ఆంజనేయులు కూడా సహాయ నిధికి తోడ్పాటునందించారు.పూర్వ విద్యార్థులు, గురువుల సమిష్టి కృషితో సేకరించిన రూ. 85 వేల నగదును బ్రహ్మచారి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. కష్టకాలంలో అండగా నిలిచిన స్నేహితులు, గురువులకు బ్రహ్మచారి కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మునుకుంట్ల ముటుకులోజు ప్రభాకర్ చారి, ఎదురోదు విశ్వనాథ్, బొల్లోజు భూషణ్, పాశం కృష్ణ, సురకంటి రాజిరెడ్డి, కొంతం జంగారెడ్డి, గోశిక భాస్కర్, ఎర్ర వెంకటేశం, కూరెళ్ల బ్రహ్మచారి, గోశిక హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పంతంగి గ్రామానికి ఎమ్మెల్యే నిధులతో రెండు బోర్లు మంజూరు

**- కొబ్బరికాయ కొట్టి బోరు పాయింట్లను ప్రారంభించిన సర్పంచ్ శ్రీలత సుందర్**



**తొలి అక్షరం/చౌటుప్పల్, అక్టోబర్ 11:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులతో చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి రెండు బోర్లు మంజూరయ్యాయి. గ్రామ ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు మంజూరైన బోరు పాయింట్లను సర్పంచ్ కాకి శ్రీలత సుందర్ ఆదివారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలో నీటి సౌకర్యం మెరుగుపడేందుకు బోర్లు మంజూరు కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోయ సదానందం, వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి, సప్పిడి ప్రభాకర్‌రెడ్డి, మధగోని శంకర్, పరమేశ్వరి, బోయ హారిక కిరణ్, గుండేపురం ప్రతిభ నరేష్, బండ శేఖర్, రత్నం శ్రీకాంత్, బాతరాజు వెంకటేష్ పాల్గొన్నారు.అలాగే కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, మాజీ సర్పంచ్ అంతటి రమేష్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బోయ అంబేద్కర్, దూసరి వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కడగంచి చలమంద రాజు, రామాలయ చైర్మన్ కడగంచి జనార్ధన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్, ఎమ్మార్పీఎస్ నాయకుడు బోయ లింగస్వామి, కాంగ్రెస్ నాయకుడు కడగంచి వెంకటేష్, బీఆర్ఎస్ నాయకుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జ్ఞానోదయ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక: ప్రిన్సిపాల్ ఉపేందర్**









**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11:**ఖమ్మం శ్రీనివాస్‌నగర్‌లోని శ్రీ జ్ఞానోదయ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని, పూల అందాలను ఆరాధించే విశిష్టమైన పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా మహిళలు చిన్నాపెద్దా తేడా లేకుండా బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలతో వేడుకలు జరుపుకోవడం తెలంగాణ ప్రత్యేకత అని తెలిపారు. **తొమ్మిది రోజుల పాటు వేడుకలు**ఈ నెల 10 నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ సంబరాలు కొనసాగుతాయని ఉపేందర్ వివరించారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే వేడుకలు అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ మీదుగా సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని తెలిపారు.బతుకమ్మ పండుగ ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతూ తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందిస్తుందని అన్నారు. పండుగ వేడుకల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, సహజసిద్ధమైన పూలు, పర్యావరణహిత వస్తువులను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ యోధుడు తాడూరు పరమేష్‌కు ఘన సన్మానం

**• రాష్ట్ర సాధన కోసం విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర.. జైలు జీవితాన్ని సైతం లెక్కచేయని పోరాటం**



**తొలి అక్షరం/చౌటుప్పల్, అక్టోబర్ 11:**తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని, రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరు పరమేష్‌కు బీఆర్ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో న్యాయవిద్య అభ్యసిస్తున్న సమయంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పరమేష్, విశ్వవిద్యాలయంతో పాటు చౌటుప్పల్ ప్రాంతంలోనూ పలు విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే లక్ష్యంతో జరిగిన ఉద్యమాల్లో ముందుండి పోరాడిన ఆయన, రాష్ట్ర సాధన కోసం జైలు జీవితాన్ని సైతం ఎదుర్కొన్నారు. ఉద్యమ సమయంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ బీఆర్ఎస్ పార్టీ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కమిటీ ప్రతినిధులు పరమేష్‌ను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన పోషించిన పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమంలో పాల్గొని, ప్రస్తుతం న్యాయవాదిగా సేవలందిస్తున్న తాడూరు పరమేష్‌కు లభించిన సన్మానం ఉద్యమకారులకు దక్కిన గౌరవంగా నిలిచింది.

# దేవీ నవరాత్రులతో యువతలో భక్తిభావం పెంపొందాలి

**• ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆధ్యాత్మిక విలువలను అలవర్చుకోవాలి**

**• మసనం శ్రీను, మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు**



**తొలి అక్షరం/చౌటుప్పల్, అక్టోబర్ 11:** దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలు, యువతీ యువకులు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మసనం శ్రీను పిలుపునిచ్చారు. దుర్గామాతను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ, అమ్మవారి ఆశీస్సులు పొందాలని సూచించారు.దేవీ నవరాత్రులు భక్తి, ఆధ్యాత్మికత, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. యువతీ యువకులు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, పెద్దల పట్ల మర్యాద, సమాజం పట్ల బాధ్యతతో మెలగాలని అన్నారు.నవరాత్రి ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావం, ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేలా నిర్వహించుకోవాలని కోరారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# సత్తుపల్లిలో కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహావిష్కరణ

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆవిష్కరణ**



**తొలి అక్షరం / ఖమ్మం జిల్లా ప్రతినిధి, సత్తుపల్లి, అక్టోబర్ 11:**సత్తుపల్లిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాబూజీ విగ్రహాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చేనేత రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, విజయ్‌కుమార్, రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమర్తపు మురళి, సంఘ నాయకులు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, మంత్రి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామన్నపేటలో బీజేపీ లేబర్ సెల్ మండల కన్వీనర్ల నియామకం

**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** రాష్ట్ర కన్వీనర్ అంది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, జిల్లా కన్వీనర్ ఐతరాజు సిద్దు, కో-కన్వీనర్ అనుమోజు రామాచారి ఆధ్వర్యంలో నియామకాలు జరిగాయి.రామన్నపేట పట్టణానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు కూనూరు సుధాకర్ గౌడ్ ను లేబర్ సెల్ మండల కన్వీనర్ గా, దుబ్బాక గ్రామానికి చెందిన కాందూరి నరేష్ ను మండల కో-కన్వీనర్ గా నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడుతామని నూతన కన్వీనర్లు తెలిపారు.






# ఎన్నారం గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** మండలంలోని ఎన్నారం గ్రామంలో దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొండూరు శంకర్, కే మహేష్, ఆర్ పరమేష్, జయ, సురేష్, సునీల్, రాజు, రమ్య, వసంత, వైష్ణవి, వినయ్, రామ బొట్టు సాయి కుటుంబ సభ్యులు, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావంపై నేడు సీఎం వీడియో కాన్ఫరెన్స్

**- రైతులు పాల్గొని విజయవంతం చేయాలి: వ్యవసాయ అధికారి భూక్య మహేందర్**



**తొలి అక్షరం/నెల్లికుదురు, అక్టోబర్ 11:**రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. నెల్లికుదురు మండలంలోని నెల్లికుదురు, ఆలేరు, మునిగలవీడు రైతు వేదికల్లో ఈ కార్యక్రమం జరగనుంది. రబీ పంటల సాగు, పంటల ఎంపికపై ముఖ్యమంత్రి సూచనలు ఇవ్వనున్న నేపథ్యంలో రైతులందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ కోరారు.

# నీర్నేములలో ఘనంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** మండలంలోని నీర్నేముల గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి 11వ వార్షికోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో యూత్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన ఓటుమన గొంతుక కార్యక్రమం

**- శాసనమండలిలో ఉద్యమకారులకు ప్రాతినిధ్యం కల్పించాలి**



**తొలి అక్షరం/రామన్నపేట, అక్టోబర్ 11:**శాసనమండలిలో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టఫ్) ఆధ్వర్యంలో రామన్నపేటలో "మన ఓటుమన గొంతుక" కార్యక్రమం నిర్వహించారు. ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి వారికి రాజకీయంగా తగిన అవకాశం కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే చాంద్, మండల అధ్యక్షుడు నోముల శంకర్, ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి లింగయ్య, జిల్లా నాయకులు రెబ్బాసు రాములు, డాక్టర్ కొండ మల్లేశం గౌడ్, గడ్డం యాదగిరి, చోల్లేటి పాండురంగాచారి, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం యాదయ్య, మద్దే గాల నరసింహా, కైరంకొండ సంతోష్, పెండం రవీందర్, స్కైలాబ్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## తిరుమలాయపాలెం మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా, అక్టోబర్ 11:** రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నిర్మాణాలు పూర్తయిన భవనాలను ప్రారంభించారు. తెట్టెలపాడు నుంచి బీరోలు వరకు రూ.6.50 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. సుబ్లేడ్ గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ పలు పథకాలను అమలు చేస్తోందన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్నబియ్యం పంపిణీ, సన్నవడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కల్పిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా సమగ్ర పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు, రెండో విడతలో మరో రెండున్నర లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్లతో కలిపి సుమారు ఎనిమిది లక్షల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం విడతలవారీగా రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు. ఇళ్ల మంజూరులో కులం, మతం, పార్టీ అనే తేడాలు చూడబోమని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో విద్యుత్, నీటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే సాగులో ఉన్న పంటలు ఎండిపోకుండా కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నీటి లభ్యత, విద్యుత్ కొరత దృష్ట్యా రైతులు రెండో పంట సాగు విషయంలో జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్‌ఈ యుగంధర్‌రావు, పీఆర్ ఎస్‌ఈ వెంకట్‌రెడ్డి, డీఆర్‌డీవో శ్రీరామ్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఎంపీడీవో సిలార్ సాహెబ్, సర్పంచులు నర్సమ్మ, స్వాతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా ఈక్యూఐపీ2026

**- నాణ్యమైన విద్యే లక్ష్యం.. 300 మందికి పైగా ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ**





**తొలి అక్షరం/షాద్‌నగర్, అక్టోబర్ 11:** విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా షాద్‌నగర్‌లోని మాస్టర్ మైండ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎడ్యుకేషనల్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఈక్యూఐపీ2026)ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన 300 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొని రెండో విడత బోధనా ప్రణాళికపై ప్రత్యేక శిక్షణ పొందారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ డాక్టర్ సంగాని రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల నైపుణ్యాలు కీలకమని అన్నారు. ఆధునిక బోధనా పద్ధతులను అనుసరిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం, సమస్యలను పరిష్కరించే సామర్థ్యాలను పెంపొందించాలని సూచించారు. తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం తదితర విషయాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధించే పద్ధతులపై నిపుణులు శిక్షణ ఇచ్చారు. ప్రాజెక్టులు, శాస్త్రీయ నమూనాలు, కళలు, చేతిపనుల ద్వారా పాఠ్యాంశాలను ఆసక్తికరంగా బోధించే విధానాలను వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆయేషా, ఇన్‌చార్జి డైరెక్టర్ ఎండీ ఖాజా సిద్దిక్, డైరెక్టర్లు అచ్చి నాగరాజు, గులాం అహ్మద్ ఖాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలను మెరుగుపరచడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

## జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జ్యోతి

## ఖమ్మం కలెక్టరేట్‌లో ఘనంగా రెండో రోజు బతుకమ్మ సంబరాలు





**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగలో భాగంగా ఆదివారం ఖమ్మం కలెక్టరేట్‌లో రెండో రోజు అటుకుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో అధికారులు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని, వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలు, ఆటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి, మహిళల ఐక్యతకు, ప్రకృతిపై ఉన్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడటంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. సహజసిద్ధమైన పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు, ఆటలతో వేడుకలు నిర్వహించడం తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని పేర్కొన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్న బతుకమ్మ సంబరాల్లో భాగంగా ప్రతిరోజూ వివిధ శాఖల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై భావితరాలకు అవగాహన కల్పించడంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.

# ఉద్యమకారులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించాలి

**- టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య డిమాండ్**



**తొలి అక్షరం / రామన్నపేట, అక్టోబర్ 11:** భువనగిరిలోని ఎస్వీ హోటల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో “మన ఓటుమన గొంతుక” సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజయ్య మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు ప్రభుత్వం సముచిత గౌరవం, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక స్థానాన్ని ఉద్యమకారులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు ఎమ్మెల్సీ అవకాశం కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. త్వరలో హైదరాబాద్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో టీయూఎఫ్ నాయకులు, పలువురు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# రామన్నపేటలో విలేకరి తండ్రి మృతి

## - కాంగ్రెస్ నాయకుల నివాళి



**తొలి అక్షరం/రామన్నపేట: అక్టోబర్ 11:** వార్త విలేఖరి అప్పం చెన్నకేశవ తండ్రి అప్పం సోమరాజు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి పూలమాల వేసి కాంగ్రెస్ నాయకులు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్, ఉప సర్పంచ్ మోటి రమేష్, సాల్వేర్ అశోక్, గుత్త నర్సిరెడ్డి, బొడ్డు సాలయ్య, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, జిల్లా వెంకటేశం, మహమ్మద్ అక్రమ్, కోట సుధాకర్, లెంకల ప్రవీణ్, కొమ్ము శేఖర్, బండ లింగస్వామి, నకరికంటి సుదర్శన్, మినుముల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పం సోమరాజం మృతి బాధాకరం... ఎస్.కె. చాంద్ నివాళులు

**తొలి అక్షరం / రామన్నపేట, అక్టోబర్ 11:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, వార్తా రిపోర్టర్ చెన్నకేశవులు తండ్రి అప్పం సోమరాజం మృతి బాధాకరమని టీఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె. చాంద్ అన్నారు. సోమరాజం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల నరసింహ, టి. ప్రసాద్, అరిగే బాలయ్య పాల్గొన్నారు.



# ప్రకృతి ఆరాధనకు ప్రతీక బతుకమ్మ!

**- సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్**



**తొలి అక్షరం / షాద్‌నగర్, అక్టోబర్ 11:** బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని మొత్కూలగూడ సర్పంచ్ జెట్ట లావణ్య రమేష్ అన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు, గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది రోజుల సంబరాలు మహిళల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందిస్తూ ఈ నెల 18 వరకు వేడుకలను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వానరసి నరసింహులు, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ నరసింహులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు

**- మొత్కూలగూడ ప్రజలకు కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్ట రాజు శుభాకాంక్షలు**



**తొలి అక్షరం / షాద్‌నగర్, అక్టోబర్ 11:** నందిగామ మండలం మొత్కూల గూడ గ్రామ ప్రజలకు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్ట రాజు శరన్నవరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. శరన్నవరాత్రులు ప్రజల్లో భక్తిభావం, ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించాలని కోరారు. దుర్గమ్మ కృపతో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, దసరా పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని అన్నారు.

# గుబ్బగుర్తిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**తొలి అక్షరం / కొనిజర్ల, అక్టోబర్ 11:** తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దంతాల ప్రశాంతి నరసింహారావు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పత్తిపాటి సతీష్, మహ్మద్ సైదెల్లి, వీఓఏ కుంచాల లావణ్యతో పాటు గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ మహిళల్లో ఐక్యత, ఆత్మీయతను పెంపొందిస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

# షాద్ నగర్ ట్రాఫిక్ సిఐ శంకరయ్య బదిలీ

**- షాద్‌నగర్ నూతన ట్రాఫిక్ సిఐగా వెంకటేశ్వర్లు**

**- కేశంపేట సీఐ నరహరి స్థానంలో రూరల్ సిఐ శ్రీనివాస్**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్11:** షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న శంకరయ్య యాదవ్ బదిలీ జరిగింది. ఆయన స్థానంలో విఆర్ నుండి వెంకటేశ్వర్లు ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ సిఐ గా పని చేసిన శంకరయ్య యాదవ్ ఆమన్ గల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్లారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ శాఖ విడుదల చేసిన బదిలీ ఉత్తర్వులతో వీరికి స్థాన భ్రంశం కలిగింది. అదేవిధంగా కేశంపేట సిఐ నరహరి కూడా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో షాద్ నగర్ రూరల్ సిఐ శ్రీనివాస్ కేశంపేట సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

# ఇంద్రపాలనగరంలో ఘనంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** ఇంద్రపాల యువజన సంఘాల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యఅమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్దాస్ విక్రమ్, ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మాజీ సర్పంచ్ కాటేపల్లి సిద్దమ్మ యాదయ్య, బీఆర్ఎస్ మండల నాయకులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు బొల్ల మత్స్యగిరి, పగుడాల ఉపేందర్, భువనగిరి మధు, వడ్లకొండ చంద్రశేఖర్, జిట్టబోయిన నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే జూన్ నాటికి యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణాలు పూర్తి చేయాలి

### - అధికారులు, కాంట్రాక్టర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు

**తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 11:** వచ్చే ఏడాది జూన్ నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లో నిర్మాణంలో ఉన్న పాఠశాల పనులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నాలుగు విద్యా భవనాల్లో ఒకటి స్లాబ్ స్థాయికి చేరుకోగా, రెండు భవనాల పనులు పునాది స్థాయిలో ఉన్నాయని, మరో భవనం



పనులు ప్రారంభం కాలేదని అధికారులు వివరించారు. తొమ్మిది వసతి గృహాల్లో ఒకదాని మొదటి అంతస్తు స్లాబ్ పూర్తికాగా, ఐదు భవనాల పనులు పునాది స్థాయిలో ఉన్నాయని, మరో మూడు ప్రారంభం కాలేదని తెలిపారు. వంటగది, భోజనశాల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయి. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. కార్మికుల సంఖ్యను పెంచి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు, గౌరవం లభిస్తాయని మంత్రి అన్నారు. కుల, మత, వర్గ, ప్రాంత, ధనిక, పేద తారతమ్యాలు లేకుండా అన్ని వర్గాల విద్యార్థులు ఒకే చోట చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఈఈ బుగ్గయ్య, ఆర్ అండ్ బీ ఎస్ఈ యుగంధర్‌రావు, పీఆర్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, హౌసింగ్ పీడీ భూక్య శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ వినయేందర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కంచర్ల రామకృష్ణారెడ్డిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆనాటి తెలంగాణ ఉద్యమ పోరాటాలను కెసిఆర్ పోరాటంతో రాష్ట్ర సాధనను నూతన జిల్లాల ఏర్పాటును గుర్తుచేసుకొని తెలంగాణ ఉద్యమకారుడు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సన్మానించడం జరిగింది

# వేయి స్తంభాల ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### తొలి రోజు బాలా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

### నాయిని దంపతుల జ్యోతి ప్రజ్వలనతో ఉత్సవాలకు శ్రీకారం

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ చారిత్రక వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి తొమ్మిది రోజుల ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం బేరిపూజ, ధ్వజారోహణం,



గణపతి, నవగ్రహ, అష్టదిక్పాలక పూజలు, పుణ్యాహవాచనం అనంతరం రుద్రేశ్వరి అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకాలు, నవవర్ణార్చన నిర్వహించారు. ఉత్సవాల్లో మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించగా, భక్తులకు దివ్యమంగళ రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని పూజిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. శ్రీదేవి ఉపాసకుడు భరత్ శర్మ ఆధ్వర్యంలో లలితా త్రిశతి పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో మహారుద్ర పునశ్చరణ, దుర్గాసూక్తం, గణపతి అథర్వశీర్ష పారాయణంతో పాటు లలితా త్రిపుర సుందరి మహాయాగం ప్రారంభించారు. అమ్మవారికి జింక వాహన సేవ, సుహాసినీ పూజ అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వెంపటి శ్రావణి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించింది. ఆలయ ఈవో డి. అనిల్‌కుమార్ అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు. ఉత్సవ సమితి ఉపాధ్యక్షుడు పల్లం రమేష్ దంపతులు, ముఖ్య సలహాదారు కోనా శ్రీకర్, కిరణ్, ప్రవీణ్, సతీష్ ఏర్పాట్లలో పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 11:** ఇంద్రపాలనగరం జడ్పీహెచ్ఎస్ 1986-87 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. 39 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న సహచరులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాటి గురువులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగస్వామి, మల్లం వెంకటేష్, జి.నరేందర్, ఎస్.నాగభూషణాచారి, ఎస్.మల్లేష్, ఎస్.రమేష్, బి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ ఆలయంలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### - తొలి రోజు బాలా త్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 2026 పరాభవ నామ సంవత్సర శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఆలయ ఈవో రామల సునీత, వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఉదయం అమ్మవారికి పూర్ణాభిషేకం, గణపతి పూజ, పుణ్యాహవాచనం, భేరీపూజ, ధ్వజారోహణం నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారిని బాలా త్రిపుర సుందరిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శైలపుత్రి క్రమంలో, సాయంత్రం యోగనిద్రా దుర్గా క్రమంలో పూజలు నిర్వహించి వృషభ, మృగ వాహన సేవలు చేపట్టారు. నవరాత్రుల సందర్భంగా వేద పారాయణంతో పాటు మారుతి, శతచండీ, మహారుద్ర, గణేశ, సుదర్శన, సౌర, మహాలక్ష్మి, దశమహావిద్య, దుర్గా, సరస్వతీ యాగాలను ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. పలువురు న్యాయమూర్తులు కూడా దర్శనం చేసుకున్నారు. నిత్య అన్నదాన కార్యక్రమానికి ఉపయోగపడేలా హైదరాబాద్‌కు చెందిన పొన్నలూరి వెంకటసుబ్రహ్మణ్యంరాజ్యలక్ష్మి దంపతులు సుమారు రూ. 1.50 లక్షల విలువైన వంట పాత్రలను దేవస్థానానికి అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు.



# పెద్దనాగారం వద్ద ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రారంభం

### • ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్



**తొలిఅక్షరం/నర్సింహులపేట , అక్టోబర్ 11:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పెద్దనాగారం స్టేజి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. మరిపెడ మండలం వీరారం గ్రామంలోని అజ్మీర తండాకు చెందిన అజ్మీర కిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు రిబ్బన్ కట్ చేసి పెట్రోల్ బంక్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.




# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్11:** పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని వాచ్యా తండాలో శివ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. సొంత ఇల్లు పేదల ఆత్మగౌరవానికి, కుటుంబ భద్రతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. అర్హులైన పేదలకు ఇళ్లు మంజూరు చేసి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నూతన గృహంలో శివ దంపతులు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు, సర్పంచ్ నీలయ్య, గోబ్ర్య నాయక్, జక్కని రవికుమార్, మల్లేష్, ఆంజనేయులు, సత్యం రెడ్డి, బాలరాజ్, సలీం, యాదయ్య, వెంకటనరసింహ రెడ్డి, వెంకట్రాములు, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాయిని రాజేందర్ రెడ్డి అన్నకు హృదయపూర్వక కృతజ్ఞతలు



**తొలి అక్షరం/ హన్మకొండ ప్రతినిధి:** నాయిని రాజేందర్ రెడ్డి అన్న నాపై నమ్మకంతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 31వ డివిజన్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగించిన సందర్భంగా డిసిసి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామిళ్ల సురేష్ మాట్లాడుతూ...వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,బట్టి శీనన్న,తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజన్న డివిజన్ ఇంచార్జి మార్క విజయ్ కుమార్,డివిజన్ అధ్యక్షులు సత్తు రమేష్,కాంగ్రెస్ నాయకులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,పార్టీ బలోపేతానికి మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను.అదే ఉత్సాహంతో అదే పట్టుదలతో పార్టీ జెండా అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తాను అని హనుమకొండ జిల్లా డి సి సి కార్యవర్గ సభ్యులు మామిండ్ల సురేష్ ఈ సందర్భంగా తెలిపారు.

# టీ20 చరిత్రలో రెండోసారి అరుదైన రికార్డు

టీ20 క్రికెట్‌లో బ్యాటర్లు చెలరేగితే స్కోరు ఎంత భారీగా ఉంటుందో భారత్, వెస్టిండీస్ జట్లు మరోసారి చూపించాయి. అక్టోబర్ 9న రాంచీలో జరిగిన రెండో టీ20లో ఇరు జట్లు కలిసి 501 పరుగులు చేశాయి. టీ20 అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో ఒక మ్యాచ్‌లో 500కు పైగా పరుగులు నమోదవడం ఇది రెండోసారి. ఇంతకుముందు 2023లో సౌతాఫ్రికా, వెస్టిండీస్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 517 పరుగులు నమోదయ్యాయి. తాజా మ్యాచ్‌లో భారత్ 249/5 స్కోరు చేయగా, వెస్టిండీస్ 18.3 ఓవర్లలో 252/4తో లక్ష్యాన్ని అందుకుంది.సంజూ శాంసన్ విధ్వంసంటాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు భారీ స్కోరు సాధించింది. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ కేవలం 41 బంతుల్లో 82 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. అతడి ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఇషాన్ కిషన్ 22 బంతుల్లో 43 పరుగులు చేయగా, తిలక్ వర్మ 18 బంతుల్లో అజేయంగా 44 పరుగులు సాధించాడు. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ 18 బంతుల్లో 40 పరుగులు చేయడంతో భారత్ స్కోరు 249/5కు చేరింది. ఈ స్కోరు భారీగా కనిపించినా, విండీస్ బ్యాటర్లు మరింత దూకుడుగా ఆడటంతో భారత జట్టుకు విజయం దక్కలేదు.షాయ్ హోప్ సెంచరీ250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు తొలి ఓవర్‌లోనే రెండు వికెట్లు కోల్పోవడం ఎదురుదెబ్బగా మారింది. అయినా కెప్టెన్ షాయ్ హోప్ ఏమాత్రం ఒత్తిడికి లోనుకాకుండా బ్యాటింగ్ కొనసాగించాడు. అతడు కేవలం 45 బంతుల్లో అజేయంగా 102




పరుగులు చేశాడు. మరోవైపు షెర్ఫేన్ రదర్‌ఫోర్డ్ 37 బంతుల్లో 84 పరుగులతో భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి మ్యాచ్‌ను విండీస్ వైపు తిప్పారు. చివర్లో రొమారియో షెఫర్డ్ 13 బంతుల్లో అజేయంగా 34 పరుగులు చేయడంతో విండీస్ 252/4తో లక్ష్యాన్ని ఛేదించింది.భారత్‌పై వెస్టిండీస్ సాధించిన ఈ విజయం మరో అరుదైన రికార్డును సృష్టించింది. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 250 పరుగులు లేదా అంతకంటే ఎక్కువ లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించడం ఇది రెండోసారి. 2023లో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌పై 259 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఈ విభాగంలో అగ్రస్థానంలో నిలిచింది. ఇప్పుడు భారత్‌పై 250 పరుగుల లక్ష్యాన్ని అందుకున్న వెస్టిండీస్ రెండో స్థానంలో నిలిచింది. రాంచీ మ్యాచ్‌లో మొత్తం 501 పరుగులు నమోదవడంతో, భారత్‌లో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఇదే అత్యధిక పరుగుల సమాహారంగా నిలిచింది. ఈ ఏడాది భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో నమోదైన 499 పరుగుల

# బంగారం ధరల్లో మళ్లీ మార్పు.. 10 గ్రాముల రేటు ఎంతో తెలుసా?

బంగారం ధరల్లో ఊహించని మార్పులు చోటుచేసుకుంటున్నాయి.. బులియన్ మార్కెట్ లో ఒక్కోసారి ధర పెరిగితే.. మరికొన్ని సార్లు తగ్గుతుంటాయి.. అమెరికా–ఇరాన్ యుద్ధం, రష్యా–ఉక్రెయిన్ మధ్య ఉద్రిక్తతలు.. ఇలా అంతర్జాతీయ పరిస్థితులు మార్కెట్ ధరలపై ప్రభావం చూపుతుంటాయి. కాగా.. ఇటీవల కాస్త తగ్గి ఊరటనిచ్చిన బంగారం ధరలు మళ్లీ పెరిగాయి.. ఆ తర్వాత స్థిరంగా కొనసాగుతున్నాయి. పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ఆధారంగా మంగళవారం అక్టోబర్ 6 ఉదయం 6 గంటల వరకు దేశీయంగా బంగారం, వెండి ధరలు ఈ కింది విధంగా ఉన్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై రూ10 మేర తగ్గి.. రూ. 1,49,170 గా ఉంది. 22 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర 10 తగ్గి.. రూ. 1,36,740 గా ఉంది.వెండి కిలో ధరపై రూ. 100 మేర తగ్గి.. రూ. 2,34,900 లుగా కొనసాగుతోంది.అయితే.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యాత్యాసం ఉంటుంది. ప్రధాన నగరాల్లో ధరలు..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పసిడి 10 గ్రాముల ధర రూ. 1,49, 170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,44,900 ఉంది.విజయవాడలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ. 1,49,170 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 గా ఉంది. వెండి





కిలో ధర రూ. 2,44,900 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ. 1,49,320, 22 క్యారెట్ల ధర రూ. 1,36,890 గా ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 ఉంది.ముంబైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,49,170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 గా ఉంది. వెండి కిలో ధర రూ. 234,900 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర రూ. 1,49,170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ. 2,44,900 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల గోల్డ్ 10 గ్రా ధర రూ. 1,49,170, 22 క్యారెట్ల ధర రూ. 1,36,740 ఉంది. వెండి కిలో ధర రూ. 2,34,900 లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు.. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం ఎప్పటికప్పుడు మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

# భారత్ ఓటమికి ఎవరినీ నిందించను.. గంభీర్ చెప్పిన అసలు మాట ఇదే

భారత్, వెస్టిండీస్ మధ్య రాంచీలో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో పరుగుల వరద పారింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 249 పరుగులు చేసింది. ఇంత భారీ స్కోరు చేసినా భారత్‌కు విజయం దక్కలేదు. వెస్టిండీస్ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి 252 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి 501 పరుగులు చేశాయి. పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 250 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన రెండో జట్టుగా వెస్టిండీస్ నిలిచింది.భారత్ భారీ స్కోరు చేయడంలో బ్యాటర్లు కీలక పాత్ర పోషించారు. సంజూ శాంసన్ 33 బంతుల్లో 82 పరుగులు చేసి అదరగొట్టాడు. ఇషాన్ కిషన్ 43 పరుగులు చేయగా, శ్రేయస్ అయ్యర్ 40, తిలక్ వర్మ 44 పరుగులతో రాణించారు. అయితే వెస్టిండీస్ బౌలర్ రోస్టన్ చేజ్ మధ్య ఓవర్లలో మూడు కీలక వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, శివమ్ దూబేలను ఔట్ చేసి భారత్ పరుగుల వేగానికి కొంతవరకు అడ్డుకట్ట వేశాడు. అతని బౌలింగ్ మ్యాచ్‌లో కీలక మలుపుగా నిలిచిందని కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసించాడు.ఓటమికి ఎవరినీ నిందించను: గంభీర్భారీ స్కోరు చేసినా మ్యాచ్‌ను కాపాడుకోలేకపోవడంపై గంభీర్ స్పందించాడు. "నేను ఎవరినీ నిందించను. 250 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయాం. వెస్టిండీస్ అద్భుతంగా ఆడింది. ఆ జట్టు విజయానికి అర్హమైనదే" అని




స్పష్టం చేశాడు. క్యాచ్‌లు మిస్ కావడం క్రికెట్‌లో సహజమని, ఎవరూ కావాలని క్యాచ్ వదలరని చెప్పాడు. ఓటమికి ఒక్క ఆటగాడిని బాధ్యుడిగా చూపించడం సరికాదని, జట్టుగా ఇంకా మెరుగుపడాల్సి ఉందని తెలిపాడు.షాయ్ హోప్, రూథర్‌ఫోర్డ్ విధ్వంసం250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. అయినా కెప్టెన్ షాయ్ హోప్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతను 45 బంతుల్లో 102 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ 37 బంతుల్లో 84 పరుగులు చేసి భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 120 పరుగులు జోడించి మ్యాచ్‌ను వెస్టిండీస్ వైపు తిప్పారు. భారత బౌలర్ మయాంక్ యాదవ్ మూడు వికెట్లు తీసినా, ప్రత్యర్థి పరుగుల వేగాన్ని ఆపలేకపోయాడు.బ్యాటర్లకు అనుకూలించిన పిచ్రాత్రి సమయంలో మైదానంలో మంచు ఎక్కువగా పడటంతో బంతిని పట్టుకోవడం

# 20 ఏళ్ల పెట్టుబడి ప్రణాళిక.. దేనికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి..?

భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టడం అంటే ప్రతి నెల కొంత మొత్తాన్ని సేవింగ్స్‌లోకి మళ్లించడం మాత్రమే కాదు. ఏ లక్ష్యం కోసం ఎంత డబ్బు అవసరం? ఆ డబ్బు ఎప్పుడు అవసరం? అందుకోసం ఇప్పటి నుంచి ఎంత పెట్టుబడి చేయాలి? అనే విషయాలను ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవడం చాలా ముఖ్యం. 20 ఏళ్ల వంటి దీర్ఘకాలిక ప్రణాళికలో ఈ విధానం మరింత ఉపయోగకరంగా ఉంటుంది. రాబోయే 20 ఏళ్లలో ఎదురయ్యే ప్రధాన ఆర్థిక అవసరాలను ముందుగా రాసుకోవాలి.

**భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత**

20 ఏళ్లకు రూపొందించే పెట్టుబడి ప్రణాళికలో.. ముందుగా భారీ లక్ష్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. ఇల్లు కొనడం, పిల్లల ఉన్నత విద్య, పిల్లల వివాహం, రిటైర్మెంట్ వంటి భారీ లక్ష్యాలను ఇందులో చేర్చాలి. ప్రతి లక్ష్యానికి ఒక నిర్దిష్ట మొత్తాన్ని, దాన్ని సాధించాల్సిన తేదీని నిర్ణయించుకోవాలి.

అన్ని లక్ష్యాల కోసం ఒకే పెట్టుబడి బకెట్‌ను ఉపయోగించడం కంటే ఒక్కో లక్ష్యానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం మంచిది. సాధారణంగా ఏడాదిలోపు అవసరమయ్యే లక్ష్యాలను స్వల్పకాలికంగా, 1--8 ఏళ్ల మధ్య లక్ష్యాలను మధ్యకాలికంగా, 8 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఉన్న లక్ష్యాలను దీర్ఘకాలికంగా పరిగణించవచ్చు.

**ద్రవ్యోల్బణాన్ని మర్చిపోవద్దు**

ఈ రోజు ఒక లక్ష్యానికి అవసరమయ్యే మొత్తం, 10 లేదా 15 ఏళ్ల తర్వాత అదే మొత్తంగా ఉండకపోవచ్చు. విద్య, ఇల్లు, వైద్యం వంటి



ఖర్చులు కాలక్రమంలో పెరిగే అవకాశం ఉంటుంది. అందువల్ల భవిష్యత్ లక్ష్యాన్ని లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి.

తక్కువ కాలంలో అవసరమయ్యే డబ్బుకు స్థిరత్వం, లిక్విడిటీకి ప్రాధాన్యత ఇవ్వాలి. మరోవైపు 15--20 ఏళ్ల తర్వాత అవసరమయ్యే డబ్బుకు మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకునేంత సమయం ఉంటుంది. కాబట్టి పెట్టుబడి ఎంపికలో లక్ష్య కాలవ్యవధి, రిస్క్ తీసుకునే సామర్థ్యం, వ్యక్తిగత పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలి. వివిధ ఆస్తి వర్గాల్లో పెట్టుబడులు విభజించడం ద్వారా రిస్క్‌ను కొంత మేర తగ్గించుకోవచ్చు, అయితే నష్టాల అవకాశాన్ని పూర్తిగా తొలగించలేం.

**రిటైర్మెంట్‌కు ప్రత్యేక స్థానం**

ఇల్లు, పిల్లల చదువు వంటి సమీప లక్ష్యాల మధ్య రిటైర్మెంట్ కోసం పెట్టుబడిని వాయిదా వేయకూడదు. 20 ఏళ్ల ఆర్థిక ప్రణాళికలో రిటైర్మెంట్ లక్ష్యానికి ముందుగానే స్థానం కల్పించాలి. దీర్ఘకాలిక రిటైర్మెంట్ పొదుపు కోసం కూడా ఒక ఎంపికగా పరిగణించవచ్చు.

**ప్రతి ఏడాది ప్రణాళికను సమీక్షించాలి**

పెట్టుబడి ఎంత రాబడి ఇచ్చిందనే దానికంటే, అది నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి చేరువ చేస్తుందా లేదా అనేది ముఖ్యం. కనీసం ఏడాదికి ఒకసారి ప్రణాళికను సమీక్షించాలి. ఆదాయం, ఖర్చులు, కుటుంబ పరిస్థితులు లేదా ఉద్యోగంలో మార్పులు వచ్చినప్పుడు కూడా పెట్టుబడి ప్రణాళికను సవరించాలి.

**ఆదాయం పెరిగినప్పుడు పెట్టుబడినీ పెంచాలి**

20 ఏళ్ల ప్రణాళికను ప్రారంభించిన మొత్తంతోనే కొనసాగించాల్సిన అవసరం లేదు. ఆదాయం పెరిగే కొద్దీ పెట్టుబడిని కూడా క్రమంగా పెంచడం వల్ల దీర్ఘకాలంలో అదనపు పెట్టుబడిపై కాంపౌండింగ్ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రతి ఏడాది కొంత మొత్తాన్ని పెంచుతూ వెళ్లడం దీర్ఘకాలిక సంపద నిర్మాణానికి ఉపయోగపడుతుంది.

# 2031 వరకు కొత్త టోర్నీ లేనట్టే.. ఐసీసీకి షాకిచ్చిన బీసీసీఐ..?




క్రికెట్ క్యాలెండర్‌లో ఇప్పటికే ఉన్న అంతర్జాతీయ టోర్నమెం ట్లతో షెడ్యూల్ నిండిపోయింది. ఈ పరిస్థితుల్లో కొత్త పోటీలకు అవకాశం లేదని భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ స్పష్టం చేసినట్టు సమాచారం. దుబాయ్ లో జరిగిన ఐసీసీ క్రికెట్ ఆపరే షన్స్ వర్క్‌షాప్‌లో ఈ అంశంపై నెలల పాటు చర్చలు జరిగినా, కొత్త టోర్నమెంట్ ప్రతిపాదన లేకుండానే సమావేశం ముగి సింది. అంతర్జాతీయ క్రికెట్‌లో ఆదాయాన్ని పెంచే మార్గాలపై ఐసీసీకి మెకిన్సే అండ్ కంపెనీ వ్యూహాత్మక నివేదిక ఇచ్చినట్టు తెలుస్తోంది. అందులో భాగంగా టీ20 ఫ్రాంచైజీ జట్లతో వరల్డ్ క్లబ్ ఛాంపియన్‌షిప్ నిర్వహించడం, ఖాళీగా ఉన్న షెడ్యూల్ విండోల్లో నాలుగు దేశాల టీ20 టోర్నమెంట్లు ఏర్పాటు చేయడం వంటి ఆలోచనలు పరిశీలనకు వచ్చాయి. ఈ ప్రతిపాదనలకు మూడు ప్రధాన క్రికెట్ బోర్డులు అభ్యంతరం వ్యక్తం చేసినట్టు సమాచారం. ఆటగాళ్ల బిజీ షెడ్యూల్‌లో కొత్త టోర్నీలకు స్థలం లేదని అవి స్పష్టం చేశాయి. కొత్త పోటీని చేర్చాలంటే వన్డే ప్రపంచకప్, టీ20 ప్రపంచకప్ లేదా చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రస్తుత ప్రధాన టోర్నమెంట్లలో ఏదో ఒకదాన్ని తగ్గించాల్సి ఉంటుందని పేర్కొన్నాయి. అలాంటి మార్పు సాధ్యం కాదన్న అభిప్రాయం వ్యక్తమైంది.ఇక ఫ్యూచర్ టూర్స్ ప్రోగ్రామ్‌లో వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (ఔజ)కు సంబంధించి మార్పు వచ్చే అవకాశం ఉంది. వచ్చే ఏడాది నుంచి డబ్ల్యూటీసీని 9 జట్లతో ఉన్న ప్రస్తుత ఫార్మాట్ నుంచి 12 జట్లకు పెంచే ఆలోచన ఉన్నట్టు సమాచారం. ఆఫ్ఘనిస్థాన్, ఐర్లాండ్, జింబాబ్వేలను కూడా టెస్ట్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో చేర్చే అవకాశం ఉంది. దీనిపై ఐసీసీ ఇంకా అధికారిక ప్రణాళికను సభ్య బోర్డులకు పంపలేదు. 2031 వరకు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ తమ ద్వైపాక్షిక షెడ్యూళ్లను ఖరారు చేసుకున్నట్టు నివేదిక పేర్కొంది. 2027 ఇంగ్లిష్ సమ్మర్‌లో తదుపరి డబ్ల్యూటీసీ యాషెస్‌తో ప్రారంభం కానుంది. 2028 ఆరంభంలో ఇంగ్లండ్ భారత్‌లో ఐదు టెస్టుల సిరీస్ ఆడనుంది. 2029లో భారత జట్టు ఐదు టెస్టుల కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది.

# దీపావళికి బైక్ కొనాలని ప్లాన్ చేస్తున్నారా? దేశంలో అత్యంత చౌకైన 5 బైక్‌లు ఇవే..!



మీరు తక్కువ బడ్జెట్‌లో ఉండి, ఈ దీపావళి, పండుగ సీజన్‌లో కొత్త మోటార్‌సైకిల్ కొనాలనుకుంటే మార్కెట్‌లో అనేక కాంపాక్ట్ బైక్‌లు అందుబాటులో ఉన్నాయి. వీటి ప్రారంభ ఎక్స్–షోరూమ్ ధర సుమారు రూ. 58,000 నుండి మొదలవుతుంది. వీటిలో 100 సిసి నుండి 110 సిసి వరకు ఇంజిన్ సామర్థ్యం గల బైక్‌లు ఉన్నాయి. అలాగే రోజువారీ వాడకానికి వీటి మైలేజ్ కూడా బాగుంటుంది.హీరో హెచ్‌ఎఫ్ 100: అత్యంత తక్కువ బడ్జెట్‌లో కొత్త బైక్మీరు తక్కువ బడ్జెట్‌లో బైక్ కొనాలనుకుంటే హీరో ఎఖీ 100 అత్యంత చౌకైన ఎంపికలలో ఒకటి. సెప్టెంబర్ 2026లో ఈ బైక్ ప్రారంభ ఎక్స్–షోరూమ్ ధర సుమారు 57,719 రూపాయలు. దీనితో ఇది ఈ జాబితాలో అత్యంత తక్కువ ధర కలిగిన బైక్‌గా నిలిచది.ఇంజిన్, ట్రాన్స్‌మిషన్: హీరో ఎఖీ 100 లో 97.2 ఎఎ ఎయిర్–కూల్డ్, సింగిల్–సిలిండర్ ఇంజన్ ఉంది. ఈ ఇంజన్ సుమారు 8ూూ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. కంపెనీ ప్రకారం, ఈ బైక్ సుమారు 65–70 ఎజూశ్రీ మైలేజీని ఇస్తుంది. అయితే ఇది పరిస్థితిని బట్టి మారవచ్చు.ఫీచర్స్: ఇందులో 97.2 సిసి ఇంజన్, 4–స్పీడ్ గేర్‌బాక్స్, తక్కువ బరువు, అల్లాయ్ వీల్స్, డ్రమ్ బ్రేకులు, ఇంటిగ్రేటెడ్ బ్రేకింగ్ సిస్టమ్ ఉన్నాయి. ఈ బైక్ రోజువారీ పట్టణ వినియోగానికి బాగుంటుంది.హీరో హెచ్‌ఎఫ్ డీలక్స్: ఈ జాబితాలో రెండవ అత్యంత చౌకైన బైక్ హెచ్‌ఎఫ్ డీలక్స్, దీని ఎక్స్–షోరూమ్ (ఢిల్లీ) ధర రూ. 59,998 నుండి ప్రారంభమవుతుంది. ఎఖీ డీలక్స్ 97.2 ఎఎ ఎయిర్–కూల్డ్, సింగిల్–సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజన్ గరిష్టంగా 5.9ఎెఔ పవర్, 8.05 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్‌కు 4–స్పీడ్ గేర్‌బాక్స్ జత చేశారు. హీరో వెబ్‌సైట్ ప్రకారం, ఎఖీ డీలక్స్ ూా=ూ× మైలేజ్ 68 ఎజూశ్రీగా ఉంది.ఇంజిన్, మైలేజీ: ఎఖీ డీలక్స్ 97.2 ఎఎ ఎయిర్–కూల్డ్, సింగిల్–సిలిండర్ ఇంజన్‌తో పనిచేస్తుంది. ఈ ఇంజన్ గరిష్టంగా 5.9ఎెఔ పవర్, 8.05 చీఎ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ బైక్‌కు 4–స్పీడ్ గేర్‌బాక్స్ జత చేసింది. హీరో వెబ్‌సైట్ ప్రకారం, ఎఖీ డీలక్స్ మైలేజ్ 68 ఎజూశ్రీగా ఉంది.డీలక్స్ కొన్ని వేరియంట్లలో అ3ూ ఐడిల్ స్టాప్–స్టార్ట్ సిస్టమ్ ఉంటుంది. ఇది ట్రాఫిక్‌లో బైక్ ఎక్కువ సేపు నిశ్చలంగా ఉన్నప్పుడు ఇంజిన్‌ను ఆపివేసి, ఇంధనాన్ని ఆదా చేయడానికి సహాయపడుతుంది. ఇది కాకుండా ఇూజుచీూ ఫ్యూయల్ ఇంజెక్షన్, టెలిస్కోపిక్ ఫ్రంట్ సస్పెన్షన్, వెనుక అడ్జస్టబుల్ షాక్ అబ్జార్బర్, ×దీూ వంటి ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. ఈ 100 సిసి కంప్యూటర్ బైక్, ఆఫీసుకు, కాలేజీకి లేదా మార్కెట్‌కు రోజూ వెళ్లి రావడానికి ఒక బడ్జెట్ ఆప్షన్.



## హీరోలకు పాన్ ఇండియా మోజు ఎక్కువైంది

ప్రముఖ సినీ రచయిత కోన వెంకట్ తెలుగు సినీ పరిశ్రమలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యంగా స్టార్ హీరోల ప్రాజెక్ట్ ఎంపికలు, రచయితల తగ్గుతున్న ప్రాధాన్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. కామ్రేడ్ కళ్యాణ్ సక్సెస్ మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. స్టార్ హీరోలు గతంలో మాదిరిగా ఎక్కువ సినిమాలు చేయకపోవడంపై ప్రశ్నించగా.., కోన వెంకట్ దీనికి ప్రధాన కారణం పాన్ ఇండియా మోజు అని స్పష్టం చేశారు. మంచి కథలు దొరకడం లేదన్న హీరోల వాదనను ఆయన పూర్తిగా ఖండించారు. కథలు లేవు, రావట్లేదన్నది నేను ఒప్పుకోను. నాకు అవకాశం ఇస్తే, ప్రతి హీరో దగ్గర కొంతమంది కొత్త డైరెక్టర్లను, రీసెంట్‌గా వచ్చిన డైరెక్టర్లను ప్రతి వీకెండ్ తీసుకెళ్లి కూర్చోబెట్టగలను విత్ స్టోరీ" అని ఆయన బలంగా చెప్పారు. హీరోలు కేవలం లార్జర్ దెన్ లైఫ్ కథలు, భారీ వసూళ్లు, పాన్ ఇండియా, పాన్ వరల్డ్, హాలీవుడ్ స్థాయి లక్ష్యాలతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.రూపొంది, ఆ తర్వాతే అల్టిమేట్‌గా పాన్ ఇండియా విజయాలుగా నిలిచాయని ఆయన గుర్తుచేశారు. కన్నడ చిత్రమైన "కాంతారా"ను కూడా ఆ భాష పరిశ్రమ కోసమే తీశారని, అది ప్రపంచవ్యాప్తంగా విజయం సాధిస్తుందని తీసినప్పుడు వారు ఊహించలేదని తెలిపారు. "కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో" అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీ పరిశ్రమలో రచయితల పాత్ర క్రమంగా తగ్గుముఖం పట్టడంపై కోన వెంకట్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రచయితలంటూ ఒక ప్రత్యేక విభాగం ఉండేదని, ఇప్పుడు దర్శకులే రచయితలుగా కూడా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. త్రివిక్రమ్, కొరటాల చలేదని తెలిపారు. "కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో" అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీచలేదని తెలిపారు. "కనీసం మన భాష వరకు మనం పరిమితం అయ్యి మన ఆడియన్స్‌ని.. మన ఆడియన్స్‌కి దూరం అయిపోయి, వాళ్ళు ఇంక పక్క భాషకి వెళ్ళిపోయి లేకపోతే ప్రపంచమంతా వెళ్ళిపోదాం అనడం కరెక్ట్ కాదేమో" అని ఆయన అన్నారు. ముందుగా తమ సొంత భాషా ప్రేక్షకులకు న్యాయం చేయాలని ఆయన సూచించారు.తెలుగు సినీ పరిశ్రమలో రచయితల పాత్ర క్రమంగా తగ్గుముఖం పట్టడంపై కోన వెంకట్ తీవ్ర ఆందోళందోళశివ, బాబీ, హరీష్ శంకర్ వంటి దర్శకులందరూ మొదట రచయితలుగానే తమ కెరీర్‌ను ప్రారంభించారని, వారంతా తన అసిస్టెంట్లుగా పనిచేశారని కోన వెంకట్ గుర్తు చేసుకున్నారు. "వీళ్ళందరినీ చూసిన తర్వాత డైరెక్షన్ చేయకూడదని ఫిక్స్ అయ్యాను," అని ఆయన అన్నారు. అదేవిధంగా దర్శకులకు ఉన్న గౌరవం, పారితోషికం రచయితలకు లభించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. "డైరెక్టర్ దగ్గరికి వచ్చేటప్పటికీ ఎందుకు ఇంత ఇవ్వాలి అని బేరం ఆడతారు, రైటర్స్ దగ్గరికి వచ్చేటప్పటికీ... ఇక వాళ్లు ఒకరోజు జూనియర్ ఆర్టిస్టులకి

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్లకు ఉండే క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఇప్పుడు వెండితెరతో పాటు బుల్లితెర నటీమణులు కూడా ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంటున్నారు. తమ నటనతో పాటు వ్యక్తిగత జీవితంతోనూ వార్తల్లో నిలుస్తున్నారు. అలాంటి వారిలో ఒకరు రష్మీ దేశాయ్. ఒకప్పుడు ఎన్నో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్న ఈ నటి.. ఇప్పుడు టెలివిజన్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. అయితే ఆమె జీవితంలో ఎదురైన కష్టాల గురించి తెలిస్తే మాత్రం ఆశ్చర్యపోవాల్సిందే!రష్మీ దేశాయ్ పేరు హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు సుపరిచితమే. తన అందం, నటనతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. భోజ్‌పురి చిత్రాలతో నటిగా ప్రయాణం మొదలుపెట్టిన రష్మీ.. ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. 2004లో విడుదలైన భోజ్‌పురి చిత్రం బల్మా బడా నాదన్తో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె.. అనంతరం పలు భోజ్‌పురి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హిందీ టెలివిజన్ సీరియల్స్‌తో విస్తృత గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే నటనతో బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకుంది.రష్మీ దేశాయ్ పేరు హిందీ టెలివిజన్ ప్రేక్షకులకు సుపరిచితమే. తన అందం, నటనతో బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ఆమె.. కెరీర్ ప్రారంభంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. భోజ్‌పురి చిత్రాలతో నటిగా ప్రయాణం మొదలుపెట్టిన రష్మీ.. ఆ తర్వాత టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. 2004లో విడుదలైన భోజ్‌పురి చిత్రం బల్మా బడా నాదన్తో సినీ రంగంలోకి ప్రవేశించిన ఆమె.. అనంతరం పలు భోజ్‌పురి సినిమాల్లో నటించింది. ఆ తర్వాత హిందీ టెలివిజన్ సీరియల్స్‌తో విస్తృత గుర్తింపు సంపాదించుకుంది. ముఖ్యంగా ప్రేక్షకులను ఆకట్టుకునే నటనతో బుల్లితెరపై తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకుంది. రష్మీ దేశాయ్ కెరీర్‌లో బిగ్‌బాస్ రియాలిటీ షో కీలక మలుపుగా నిలిచింది. బిగ్‌బాస్ హిందీ సీజన్ 13లో పాల్గొన్న ఆమె.. తన ఆటతీరు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇంట్లోని ఇతర కంటెస్టెంట్లతో జరిగిన వాగ్వాదాలతో తరచూ వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా సిద్ధార్థ్ శుక్లాతో ఆమెకు జరిగిన గొడవలు అప్పట్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ షో ద్వారా రష్మీకి మరింత గుర్తింపు లభించడంతో పాటు ఆమె వ్యక్తిగత జీవితం గురించి కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అప్పటికే టెలివిజన్ రంగంలో మంచి పేరు సంపాదించుకున్న ఆమెకు బిగ్‌బాస్ మరింత పాపులారిటీ తీసుకొచ్చింది. రష్మీ దేశాయ్ కెరీర్‌లో బిగ్‌బాస్ రియాలిటీ షో కీలక మలుపుగా నిలిచింది. బిగ్‌బాస్ హిందీ సీజన్ 13లో పాల్గొన్న ఆమె.. తన ఆటతీరు, వ్యక్తిగత అభిప్రాయాలు, ఇంట్లోని ఇతర కంటెస్టెంట్లతో జరిగిన వాగ్వాదాలతో తరచూ వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా సిద్ధార్థ్

## ఒకప్పుడు తినడానికి తిండి కూడా లేదు.. ఇప్పుడు కోట్ల ఆస్తులు..!



## ఒక్కొక్కరికి నాగార్జున వాయింపు



బిగ్‌బాస్ తెలుగు సీజన్ 10 శనివారం నాటి ఎపిసోడ్ వచ్చేసింది. రాజా చేయి వేస్తే అనే పాటతో ఎప్పటిలాగే ఎనర్జిటిక్ స్టెప్పులతో ఎంట్రీ ఇచ్చారు నాగార్జున. ముఖ్యంగా బ్లాక్ డ్రెస్ లో మరింత స్టైలీష్ గా మెరిసిపోయారు. ముందుగా కంటెస్టెంట్స్ ఆట తీరు గురించి నేరుగా ప్రేక్షకులతో మాట్లాడారు నాగ్. ఇక నిన్నటి ఎపిసోడ్ లో ప్రారంభంలోనే చరణ్ తో రోహిత్ మాట్లాడుతూ వెక్కి వెక్కి ఏడ్చాడు. షాలిని ఎక్కడ ఎలిమినేట్ అయిపోతుందోనని బాధగా ఉందంటూ చెప్పుకొచ్చారు. వెళ్లేవరకు నాతోనే ఉండరా..నాతో గొడవలేం పెట్టుకోకురా అని అంటుంది అంటూ తెగ ఏడ్చేశాడు లవర్ బాయ్ రోహిత్. అప్పుడే షాలిని వచ్చి అడగ్గా ఏం లేదంటూ కవర్ చేశాడు. ఇక తర్వాత ఒక్కొక్కరికి నాగార్జున వాయింపు స్టార్ట్ చేశాడు నాగ్. షాలినిని కన్ఫెషన్ రూంకు పిలిచాడు నాగ్. నామినేషన్స్ టైంలో సెలబ్రెటీలంతా కలిసి ఎవర్ని నామినేట్ చేయాలో డిస్కస్ చేసి నామినేట్ చేశారా అని నాగార్జున అడగడంతో నాకు అలా అనిపించింది సార్ అంటూ చెప్పుకొచ్చింది. దీంతో అసలు వీడియో చూపించి షాలిని బండారం బయటపెట్టాడు నాగార్జున. ఎవరెవరిని నామినేట్ చేయాలి అని అగ్ని పరీక్ష బ్యాచ్ మాట్లాడుకుంటున్న వీడియోను ప్లే చేశాడు. దీంతో షాలిని ఫ్యూజుల్ అవుటయ్యాయి. నామినేషన్స్ గురించి డిస్కషన్ చేయొద్దని ప్రతివారం చెప్పాను. అందరూ ఆపేశారు కానీ మీరు మాత్రం మారడం లేదు. నువ్వు లూప్ లోకి వెళ్లడమే కాకుండా అదే లూప్ లోకి అందర్నీ లాగుతున్నావు. వాళ్లు కలిసి ఆడుతున్నారని వాళ్ల మీద అలిగేషన్స్ చేశావ్ కదా. ఇప్పుడు చేసింది మీరే అంటూ కడిగిపారేశారు నాగ్.ఇక అపూర్వను అరుపూర్వ అని పిలిచారు నాగ్. ఎందుకు పిలిచానని అడగ్గా.. ఎక్కువగా అరుస్తున్నా అంటూ ఆన్సర్ ఇచ్చింది. ఎక్కువగా అరుస్తున్నా సర్ అని అపూర్వ చెప్పడంతో మరి ఇంత తెలిసినదానివి అరవడం తగ్గించుకోవచ్చు కదా అని అంటాడు నాగార్జున.ఇక రాంప్రసాద్ ఎఫ్ఐఆర్ అని అంటే ఎఫైర్ అన్నాడని షాలినిని రెచ్చగొడుతున్నావ్ అంటూ వీడియో చూపించి మరీ గాలి తీశారు. దీంతో రాం ప్రసాద్ తనను పెళ్లి చేసుకోవడానికే వచ్చావా.. అబ్బాయిని సెట్ చేయాలా లాంటి మాటలు మాట్లాడారని

## బిగ్‌బాస్ ఐదో వారం నామినేషన్స్‌లో ఏడుగురు కంటెస్టెంట్స్.



. డేంజర్ జోన్‌లో ఉన్నది ఎవరంటే?

బిగ్ బాస్ తెలుగు 10వ సీజన్ హోరాహోరీగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే సక్సెస్ ఫుల్ గా నాలుగు వారాలు పూర్తి చేసుకుంది. ఇప్పుడు ఐదో వారంలోకి అడుగు పెట్టింది. మొదటి వారం చైత్ర ఎలిమినేట్ కాగా రెండో వారంలో కృష్ణుడు బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వెళ్లిపోయాడు. ఇక మూడో వారం ఎలాంటి ఎలిమినేషన్ జరగలేదు. అయితే నాలుగో వారం అనూహ్యంగా సృష్టి వ్యాకరణం బిగ్ బాస్ నుంచి ఎలిమినేట్ అయ్యింది. ఇక సోమవారం అంటేనే బిగ్ బాస్ లో నామినేషన్ల రచ్చ ఉంటుంది. అయిదో వారం నామినేషన్ ప్రక్రియ కూడా రసవత్తరంగా సాగిందని తెలుస్తోంది. కంటెస్టెంట్ల ఒకరి తప్పులను మరొకరు చెప్తూ, మాటల యుద్ధానికి దిగారు. త్రిగుణ్, అపూర్వ, రోహిత్, ముఖేష్, వర్షిణి మధ్య ఎక్కువగా సంభాషణలు జరిగినట్టు ప్రోమోలు చూస్తే అనిపిస్తోంది. మరీ ముఖ్యంగా అపూర్వ, త్రిగుణ్ మధ్య మాటల యుద్ధం ఎక్కువగా అయినట్టు కనిపిస్తోంది. మధ్యలో ముఖేష్, వర్షిణిల పేర్లను కూడా అపూర్వ తీసినట్టు అనిపిస్తోంది. మొత్తానికి ఐదో వారం నామినేషన్స్ కూడా హోరాహోరీగానే జరిగినట్లు తెలుస్తోందిబిగ్ బాస్ 10 తెలుగు సీజన్ అయిదో వారంలో త్రిగుణ్, అమన్, రోహిత్, శాలిని, అపూర్వ, రాంప్రసాద్, చరణ్ నామినేట్ అయ్యారని సమాచారం. ఇదిలాఉటే ఈ వారం హౌస్ లో డబుల్ ఎలిమినేషన్ పక్కాగా ఉంటుందని టాక్. ఎందుకంటే వైల్డ్ కార్డు కంటెస్టెంట్స్ ఈ వీకెండ్ లోనే బిగ్ బాస్ హౌస్ లోకి వచ్చే అవకాశం ఉంది. అందుకే ఈ వారం ఇద్దరు కంటెస్టెంట్లను ఇంటికి పంపిస్తారని సమాచారం. ఐదో వారం నామినేషన్ లిస్ట్ చూస్తుంటే మాత్రం చరణ్, షాలినీ డేంజర్ జోన్‌లో ఉన్నట్టు కనిపిస్తోంది. మొదటి వారమే ఎలిమినేట్ అయిన చరణ్ అదృష్టం బాగుండి మళ్లీ హౌస్ లోకి వచ్చాడు. కానీ అతనిలో మాటలు తప్పితే ఆట లేదన్న విమర్శలు వస్తున్నాయి. తక్కువ ఓటింగ్ ఉన్న చరణ్ నాలుగో వారమే ఎలిమినేట్ అవ్వాల్సింది. అయితే త్రుటిలో మిస్ అయ్యాడు. ఇక షాలినీ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. గత వారం ఎలిమినేషన్ లో సృష్టితో పోటీ పడింది. ఈ వారం సత్తా చాటకుంటే వీరిద్దరూ బిగ్ బాస్ హౌస్ ను వీడతారని సమాచారం.



ప్యారడైజ్ తర్వాత లుక్కు మార్చిన నాని.. మేకోవర్ అదిరిపోయిందిగాటాలీవుడ్ స్టార్ హీరో నాని తన ప్రయోగాత్మక చిత్రాలతో ఎప్పుడూ ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తుంటారు. పాత్ర డిమాండ్ చేస్తే ఎంతటి విభిన్న గెటప్‌కైనా సిద్ధపడే ఆయన, తాజాగా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న పాన్-ఇండియా చిత్రం 'బ్లడీ రోమియో' కోసం పూర్తిగా కొత్త అవతారంలోకి మారిపోయారు. ఇటీవలి కాలంలో ది ప్యారడైజ్ సినిమా కోసం పూర్తిగా రగ్డ్, మాస్ లుక్‌లో కనిపించిన నాని, ఈ సినిమా కోసం అల్ట్రా-స్టైలిష్ అండ్ క్లాసీ లుక్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ కొత్త మేకోవర్‌కు సంబంధించిన లుక్ ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ డిజైనర్ ఆలిమ్ హకీమ్ చేతుల మీదుగా రూపుదిద్దుకున్న ఈ కొత్త లుక్‌లో నాని ఎంతో స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ట్రెండీ కర్లీ మల్లెట్ హెయిర్‌స్టైల్, దానికి తగినట్లుగా ధరించిన బ్లాక్ రౌండ్ సన్‌గ్లాసెస్ ఆయనకు సరికొత్త స్వాగ్‌ను తీసుకొచ్చాయి. దర్శకుడు సుజీత్ ఈ చిత్రం కోసం నానిని మునుపెన్నడూ చూడని సరికొత్త కోణంలో చూపించబోతున్నట్లు తెలుస్తోంది. నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై వెంకట్ బోయనపల్లి ఈ భారీ యాక్షన్ డ్రామాను నిర్మిస్తున్నారు.ఈ చిత్రంలో నాని పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతుందని ఇండస్ట్రీ వర్గాల టాక్. ఒకవైపు నిపుణుడైన చెఫ్‌గా కనిపిస్తూనే, మరోవైపు ప్రమాదకరమైన ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.గ్యాంగ్‌స్టర్ షేడ్స్‌ను ప్రదర్శించే సరికొత్త రోల్‌లో ఆయన నటిస్తున్నారు. "బ్లడీ రోమియో.. ది కిచెన్ ఓపెన్స్ సూన్" అంటూ వచ్చిన ప్రమోషనల్ అప్‌డేట్స్ సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చాయి. వంటశాల నేపథ్యంలో సాగే క్రైమ్ , యాక్షన్ డ్రామా ప్రేక్షకులకు ఒక కొత్త సినిమాటిక్ అనుభూతిని ఇస్తుందని చెప్పవచ్చు. ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన కీలక షెడ్యూల్ లండన్‌లో ప్లాన్ చేశారు. రొటీన్ సినిమాలకు భిన్నంగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ నాని కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందని అభిమానులు భావిస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందఈ సినిమా షూటింఈ సినిమా షూటింగ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.గ్ అక్టోబర్ నెల నుంచే స్టార్ట్ కానుందని సమాచారం. భారతీయ చిత్ర పరిశ్రమలో ఇప్పటివరకు రాని వినూత్నమైన కాన్సెప్ట్ తో సుజీత్ ఈ సినిమాను మలుస్తున్నారని సమాచారం. ది ప్యారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిందియారడైజ్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించింది.

## బ్లడీ రోమియోగా న్యాచురల్ స్టార్..